

పర్వతగిరి : చింతనెక్కొండ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



హసన్‌పర్తి : ముచ్చర్ల నుంచి సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు



పర్వతగిరి : అన్నారం నుంచి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# సీఎం కేసీఆర్ సభకు తరలిన ప్రజలు

- ఊరూరా ప్రత్యేక వాహనాల ఏర్పాటు
- జెండాలు ఊపి వాహన ర్యాలీలు ప్రారంభించిన నాయకులు



వర్ధన్నపేటలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి

వర్ధన్నపేట/హసన్‌పర్తి/కాశీబుగ్గ/పర్వతగిరి, అక్టోబర్ 27 : నియోజకవర్గ పరిధిలోని భట్టుపల్లిలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభకు భారీగా జనాలు తరలివెళ్లారు. సీఎం కేసీఆర్ హాజరైన ఈ సభకు భారీగా ప్రజలు, పార్టీ శ్రేణులు తరలి రావాలని ఎమ్మెల్యే అరూరి రమేశ్, పార్టీ శ్రేణులు మూడు రోజులపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని వినాలనే ఆలోచనతో సామాన్య ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా సభకు తరలివెళ్లారు. ప్రత్యేకంగా వాహనాలను సమకూర్చుకొని స్వచ్ఛందంగా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఇతర ప్రముఖులు బస్సులు, వాహనాల ముందు జెండాలను ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభకు తరలి వెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ స్వామిరాయుడు, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్‌ఖన్నా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ సారంగపాణి, ఇతర పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. హసన్‌పర్తి మండల నుంచి బహిరంగ సభకు తరలివెల్లి వారిలో కార్పొరేటర్లు జక్కుల రజితావెంకటేశ్వర్లు, గుగులోత్ దివ్య రాణీరాజునాయక్, 1, 2, 55, 65, 66 డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్, జంగ కుమార్‌యాదవ్, అటికం రవీందర్, ఏరుకొండ శ్రీధర్, పాపిశెట్టి శ్రీధర్, జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ నాయకులు, పార్టీ శేణులు ఉన్నారు.

3వ డివిజన్‌లోని కొత్తపేట, ఆరపల్లి, పైడిపల్లి, 14వ డివిజన్‌లోని బాలాజీనగర్, ఎస్ఆర్‌నగర్, సుందరయ్య నగర్, ఎన్టీఆర్‌నగర్‌ల నుంచి బహిరంగ సభకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణి, 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సారయ్య, వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ డివిజన్ల ఫోరం కన్వీనర్ నేరెళ్ల రాజు, 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహా, కొత్తపేట అధ్యక్షుడు బొచ్చు రాజు, పైడిపల్లి అధ్యక్షుడు పండుగ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జన్ను సారంగపాణి, జన్ను రాజయ్య, లింగం కోటి, పత్రి సుభాశ్, పత్రి రాజపోషాలు, గంధం గోవిందు, కేతిరి రాజశేఖర్, పసులాది మల్లయ్య పాల్గొన్నారు. భట్టుపెల్లిలో నిర్వహించి ప్రజా ఆశీర్వాద సభకు పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.



కాశీబుగ్గ : కొత్తపేట నుంచి సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



కాశీబుగ్గ : ఎస్ఆర్‌నగర్ నుంచి బయలుదేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



కాశీబుగ్గ : బాలాజీనగర్ జంక్షన్ నుంచి బయలుదేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

## నేడు ఐనవోలు మల్లన్న ఆలయం మూసివేత

ఐనవోలు, అక్టోబర్ 27 : ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం, ఉప దేవాలయాలు మూసివేస్తున్నట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ తెలిపారు. శనివారం అశ్విని నక్షత్రంలో మేషరాశిలో రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం, ఉప దేవాలయాలు భ్రమరాంబికాదేవి, ఎల్లమ్మతల్లి ఆలయాలు శనివారం మధ్యాహ్నం నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు మూసివేయనున్నట్లు తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం 6గంటల తరువాత సంప్రోక్షణ అనంతరం స్వామివారు, అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లుగా తెలిపారు. భక్తులు గమనించి సహకరించాలని కోరారు.

## బెటాలియన్ సిబ్బంది బైక్ ర్యాలీ

కరీమాబాద్, అక్టోబర్ 27 : పోలీస్ అమరవీరుల వారోత్సవాలు–2023లో భాగంగా శుక్రవారం మామునూరులోని 4వ బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మామునూరులోని బెటాలియన్‌లో కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి ర్యాలీ ప్రారంభించగా నాయుడుపంపు వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివన్నారు. వాహనాలను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ జగ్రత్తలు పాటించాలన్నారు. 4, 5వ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న 4,5వ బెటాలియన్ సిబ్బంది

## మంత్రి ఎర్రబెల్లి వెంటే మేముంటాం

### బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిన వెంకటేశ్వరపల్లి యువత



గోపాల్‌రావుతో వెంకటేశ్వరపల్లి యువత

రాయపర్తి, అక్టోబర్ 27 : వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతుగా పని చేస్తామని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన యువకులు స్పష్టం చేశారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు మౌనేందర్, మంద రాజు నేతృత్వంలో స్థానిక వెంకటేశ్వరపల్లి యువజన సంఘం ప్రతినిధులు, పలువురు యువకులు శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు గుడిపూడి గోపాల్‌రావును కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మంద రాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజల స్థితిగతులపై సంపూర్ణ అవగాహన కలిగిన మంత్రి ఎర్రబెల్లిని మరోమారు గెలిపించుకుంటేనే తమ జీవితాలు బాగుపడుతాయన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు రాకేశ్, భరత్, వేణు, అనిల్, తరుణ్ పాల్గొన్నారు. మండలంలోని సూర్య తండా గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు పర్యటించారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ..**

తండాలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన మునావత్ సోమ్లానాయక్, మునావత్ సీతారాంనాయక్‌ల కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు గుగులోత్ జాజునాయక్, మాంజ్యానాయక్, మునావత్ వెంకన్న, రాజ్యానాయక్, బిచ్యానాయక్, భిక్షపతి పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

సంగెం, అక్టోబర్ 27 : తాటిచెట్టుపై నుంచి పడిన గీతకార్మికుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం..

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన నారగోని వీరస్వామి అనే గీతకార్మికుడు వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కి తిగుతుండగా మోకుజారి కిందపడ్డాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం ఆయనను 108అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు.



ముస్త్యాలపల్లిలో పోలింగ్ బూతులను పరిశీలిస్తున్న అధికారులు

## పోలింగ్ బూత్‌ను పరిశీలించిన అధికారులు

నడికూడ, అక్టోబర్ 27 : మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో పోలింగ్ బూతులను ఎన్సీపీ టీం అధికారి శేషాంజనేయస్వామి, తహసీల్దార్ గుండాల నాగరాజు శుక్రవారం పరిశీలించారు. వచ్చే నెలలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ముందస్తుగా అన్ని గ్రామాల్లో పోలింగ్ బూతులను తనిఖీ చేసి తగు ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ లావుడ్య హేమనాయక్, డీటీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కరుణ, కోడెపాక భాస్కర్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో తనిఖీ

శాయంపేట, అక్టోబర్ 27 : మండల పరిధిలోని గట్లకానిపర్తి, పెద్దకోడెపాక, గోవిందాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి హరిప్రసాద్ పరిశీలించారు. కేంద్రాల్లో ర్యాంపులు, టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను పరిశీలించారు. నవంబర్ 30న జరిగే పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ నాటికి అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో కృష్ణమూర్తి తదితరులున్నారు.



గట్లకానిపర్తిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ హరిప్రసాద్